VISALANDHARA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 336] విజయవాడ 1—3—1967 బుధవారం [4 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

గుణము పొడుపు
లక్షలాదులు సుపయోగించు
సంజీవగూడు పంచ్చూపొడి
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆల్‌మంట్రెక్ — నరముల బలవృద్ధి టానిక్
టిబిలోనా — ఆరోగ్యమును వృద్ధిపరచును
జంగామలకు తైలము
సోల్ ఏజంట్లు: యువెటిడ్ కిక్ సరక్ మదరాసు, హైదరాబాద్, విజయవాడ, బంబాయి.

మా స్టాకిస్టులుగా నుండుటకు మీకిష్టమేనా ?

కాంగ్రెసు, స్వతంత్ర పార్టీలు బలపడేందుకు మాత్రమే తోడ్పడిన

కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల మధ్య ఘర్షణ

ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూ ప్రదేశ్ సమితి కార్యదర్శివర్గం హెచ్చరిక

ఐక్య కార్యాచరణకు పిలిపిరావలసిందిగా అన్ని ప్రజాతంత్ర వామపక్ష పార్టీలకు, ప్రత్యేకించి మార్క్సిస్టుపార్టీకి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 27

"కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల మధ్య ఈ ఎన్నికలలో ఏర్పడిన ఘర్షణ ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెసు, స్వతంత్రపార్టీలు బలపడినాయి కమ్యూనిస్టుపార్టీని నాశనం చేయాలని మార్క్సిస్టుపార్టీ అవలంబించిన ఎత్తుగడలు ఘోరంగా విఫలమైనాయి కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీలు సహజీవనం చేస్తూ, సహకరించుకోవలసి వుంటుందనే వాస్తవాన్ని ఈ ఎన్నికలఫలితాలు నిరూపించాయి. కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీలురెండూ కలసి పనిచేయనిపక్షంలో ప్రజాతంత్ర ఉద్యమం ముందుకు పోలేదని, ఒకరిసాయం లేనిదే మరొకరు గెలవలేరని స్పష్టమైంది" అని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం నేడు విడుదలచేసిన ప్రకటనలో స్పష్టంచేసింది.

"ప్రజాతంత్ర ఉద్యమాన్ని ఎదుర్కొంటున్న కర్తవ్యాలను గురించి, తీవ్రంగా ఆలోచించవలసిందిగా అన్ని ప్రజాతంత్ర వామపక్ష పార్టీలకు, ముఖ్యంగా మార్క్సిస్టుపార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాము ఉభయ పార్టీల మధ్య కార్యాచరణలో ఐక్యత మినహా మరొక మార్గం లేదని, ఈ విషయంలో ఉభయులూ ప్రజలకు బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేస్తున్నాము" అని ఆ ప్రకటన తెలియజేసింది.

కార్యదర్శివర్గం ప్రకటన పూర్తి పాఠం ఇలా ఉంది :

నాటి సాధారణ ఎన్నికలలో దేశంలో కాంగ్రెసు గుర్తింపుకున్నాయికి నష్టం జరిగింది. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రతిపక్షాల చేతుల్లో ఓడిపోయింది. కేరళలోనూ, పశ్చిమ బెంగాల్‌లోనూ వామపక్ష ప్రజాస్వామిక ప్రభుత్వాలు వరిపాలిస్తాయి. పార్లమెంటులో కాంగ్రెసు పాశక సంఖ్యాధిక్యతను స్వల్పం జరగడం దేశానికి మేలైంది.

ఆంధ్రదేశంలో కూడా కాంగ్రెసు బలం మరింతగా తగ్గిపోయింది 1962 లో 47 శాతం వుండిన దాని ఓట్లు 1967 లో 41 శాతానికి తగ్గిపోయాయి.

కాంగ్రెసులో ప్రారంభమైన విచ్ఛిన్నత, దాని పరిపాలనలో పెచ్చుపెరిగిపోయిన అవినీతిపరత్వ, కాంగ్రెసు ప్రజా వ్యతిరేక విధానాలపట్ల ప్రజల్లో యేర్పడిన విసుగు, ఏవగింపు వాటన్నింటి వల్ల లభించిన సానుకూలాన్ని రాష్ట్రంలో బలీయమైన కమ్యూనిస్టు ఉద్యమం వినియోగించుకొని కాంగ్రెసు అధికారానికి స్వస్తి చెప్పి వుండగలిగేది. సహజాయమైన ప్రజలంతా ఇదే అభిప్రాయాన్ని గట్టిగా వ్యక్తం చేస్తూ వున్నారు.

ఈ గుడుతర పార్శ్వతను నిర్వర్తించగల అత్యుపయుక్త ప్రతిపక్షం ఆవిర్భవించ వెందాలంటే కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలు ఒప్పందానికి రావటం, అది ప్రధాన అవసరం. ప్రతిపక్షాల మధ్య అలాంటి ఐక్యత, ఒప్పందం ఎంత ప్రయోజనకరమో కేరళలో జరుగుతోంది.

ఉభయ పార్టీల మధ్య అలాంటి ఎన్నికల బలహీనతగానూ, శత్రుంగానూ భావించి తిరస్కరించారు. కాంగ్రెసు ఓటమి జరగాలంటే, ముందు కమ్యూనిస్టుపార్టీ ఓడింపబడాలనే సూత్రీకరణ సైతం చేశారు. అందుకు అనుగుణంగానే ప్రస్తుత ఎన్నికల్లోపోరాటాన్ని కేంద్రీకరించవలసిన కమ్యూనిస్టు పార్టీపైనే అని, కాంగ్రెసుతో పోరాటంకన్నా అసిందారం చేయుచున్నారు. ఈ దుష్ట అభిప్రాయాన్నే తమను అనుసరించేవారికి నూరిపోశారు. ఈ లక్ష్యాలకి అనుగుణంగానే వారు తమ ఎత్తుగడలు రూపొందించుకున్నారు.

కాంగ్రెసును దెబ్బతీయాలనే లక్ష్యంతో నాకు, మా పార్టీకి వ్యతిరేకంగానే, లోపాయికారీగానూ, బహిరంగంగానూ స్వతంత్రపార్టీతోనూ, కాంగ్రెసు గ్రూపులతోనూ ఒప్పందాలు చేసుకున్నారు. వారి పత్రికలలోనూ, వారి నాయకుల ప్రసంగాల్లోనూ, కమ్యూనిస్టుపార్టీపైనా, పార్టీ నాయకులపైనా, అబద్ధాలు, అరాచాలతో గూడిన విషపూరిత ప్రచారం సాగింది. కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఓడించేందుకు డబ్బు అపారంగా ఖర్చు చేశారు. కమ్యూనిస్టు అభ్యర్థుల్ని ఓడించేకోసం, ధనిక వర్గాలకు చెందిన, ప్రజలకు సేవ వ్యక్తులతో నిర్గుచేశారైన ఒప్పందాలకు పాల్పడ్డారు.

గొంతెమ్మ కోర్కెలు

సద్భావాలు సంప్రతింపుల సందర్భంలో నాకు అనేక 'అతి' కోర్కెలు కోరారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తమకు యేకైక కమ్యూనిస్టు పార్టీగా గుర్తించి, కమ్యూనిస్టు పార్టీ ఒక చిన్న గ్రూపుగా వుండి పోవడానికి ఒప్పుకోలేనిదే వారి కోర్కెల సారాంశం. ఈ కోర్కెలను మేము తిరస్కరించవన్నా పాపుగా చేయకొని, కమ్యూనిస్టుపార్టీ గెలుపొందే అవకాశాలున్న స్థానాలన్నింటికీ పోటీని విస్తరింప జేశారు.

ఆత్మరక్షణ చేసుకోవడం అవసరమైంది

ఇలాంటి విధ్వంసక ఎత్తుగడలను ఎదుర్కోవడమూ, అవి వారి ఎన్నికల గూడా ఎలా ధ్వంసం చేయగలవో, మార్క్సిస్టు పార్టీ నాయకులకు ఎరుకపర్చడం అవసరమైంది, ఆత్మరక్షణకోసమే ఎదురు

(మిగతా 3 వ పేజీలో)

కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీల బలాబలాలు

రాష్ట్రం	కమ్యూనిస్టుపార్టీ		మార్క్సిస్టుపార్టీ	
	లోకసభ	అసెంబ్లీ	లోకసభ	అసెంబ్లీ
ఆంధ్ర	1	10	—	9
అస్సాం	1	7	—	—
బీహార్	5	24	—	4
బెంగాల్	5	16	5	43
పంజాబ్	—	5	—	3
కేరళ	3	19	9	52
మధ్యప్రదేశ్	—	1	—	—
రాజస్థాన్	—	1	—	—
ఉత్తరప్రదేశ్	5	14	1	1
మద్రాసు	—	2	4	11
మహారాష్ట్ర	2	10	—	1
హిమాచల ప్రదేశ్	—	2	—	—
ఒరిస్సా	—	7	—	1
మైసూరు	—	2	—	—
మణిపూర్	—	1	—	—
త్రిపుర	—	1	—	2
మొత్తం	22	122	19	127



కమ్యూనిస్టుపార్టీ చీలికవల్ల కలిగిన నష్టం

ఎన్నికలఫలితాలపై శ్రీ డాంగే వ్యాఖ్య

తిరువనంతపురం, ఫిబ్రవరి 23

కమ్యూనిస్టుపార్టీ రెండుగా చీలిపోకుండా వుంటే, ఇంకా అనేక రాష్ట్రాలలో ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడి వుండేవని, ఎన్నికల ఫలితాలు మరింత సంతృప్తికరంగా వుండేవని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఏ డాంగే నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ చెబుతున్నట్టు, దేశం మితవాదంవైపు మొగ్గుతున్నదనడం సరికాదని, దేశమంతటా ప్రజాతంత్ర అభ్యుదయకర శక్తులు పుంజుకొన్నట్లు ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయి శ్రీ డాంగే నేడిక్కడ విలేకరుల సమావేశంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

మొత్తంమీద రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వున్నాయని ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో అనిశ్చిత మాత్రం పరిస్థితి ఏర్పడ్డదని ఆయన వివరించారు.

కమ్యూనిస్టుపార్టీ రెండుగా చీలిపోకుండా వున్నట్లయితే, కేంద్రంలో సైతం కాంగ్రెసు మైనారిటీ ఎక్కడం అయ్యేదని ఆయన అన్నారు.

లోకసభలో ఉమ్మడి కార్యక్రమంపై మార్క్సిస్టులతో ఐక్యతతో పనిచేయటానికి కమ్యూనిస్టుపార్టీ సంసిద్ధంగానే వున్నదని పత్రికా విలేకరులకిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ డాంగే అన్నారు. లోకసభలో రెండుపార్టీలు ఒకే నాయకుని క్రింద పని చేయటానికి తనకు అభ్యంతరం లేదని అన్నారు: అయితే అలాంటి ఉమ్మడి కార్యక్రమానికి మార్క్సిస్టుల నుండి ముందుగా ప్రతిపాదన రావలసి వున్నదని ఆయన అన్నారు.

స్థానిక కమ్యూనిస్టునాయకులతో చర్చలు జరిపేందుకే తాను కేరళ వచ్చానని, తాను ఇక్కడనున్న మార్క్సిస్టుపార్టీపాలెట్‌బ్యూరో నాయకులతో సమావేశంకాదలచానని అన్నారు. అయితే ఎవరైనా వారితో సమావేశాన్ని ఏర్పాటుచేస్తే ఆ అవకాశాన్ని తిరస్కరించ జేసేని అన్నారు.

ఐక్యతకుదైనా కార్యక్రమంరూపొందించాలా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామిక మిశ్రమ ప్రభుత్వాలను నిర్వహించవటంపై ప్రస్తుతం చర్చ జరుగుతోందని, కేంద్రీకరించటం జరుగుతున్నదని తెల్పారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో మిశ్రమ ప్రభుత్వాలను నిర్వహించటంలో, ఉభయ పార్టీలమధ్య ఐక్యతాప్రశ్న ఆచరణీయ స్థాయికి చేరుకుంటుందని ప్రస్తుతానికి చర్చనీయాంశంగా మాత్రమే ఉన్నదని ఆయన అన్నారు.

"మేము మా పార్టీగా మా సంస్థాను రూపొందించుకొని ఇతరులనహకారంతో ఎలా చేయాలనుకొంటున్నాం' అని ఆయన అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం కన్న కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం మంచిదైనదా అని పరిపాలించగలదని ఆయన అన్నారు.

వేలాదిమంది ప్రజలు మహాప్రస్థానానికి వచ్చి శ్రీ డాంగేకు స్వాగతం చెప్పారు. మహాప్రస్థానానికి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులలో శ్రీయుతులు ఎం ఎన్. గోవిందన్ నాయర్, శ్రీ అచ్యుత మేనన్, టి. వి. థామస్ ప్రభృతులు ఉన్నారు.

నిజామాబాద్ ఘటనలపై సి.ఐ.డి. విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 23

రెండు పక్షాల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగిన నిజామాబాద్‌లో పర్యటించి వచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆ సంఘర్షణలపై సి.ఐ.డి. విచారణకు ఉత్తర్వులు జారీ చేశానని అన్నారు.

సంఘర్షణల సందర్భంగా నష్టపరిచినవారికి ముఖ్యమంత్రి నిధికుండి పరిహారాలను పంపిణీ చేసినట్లు ఆయన తెల్పారు.

అక్కడ కొత్త కలెక్టరును, కొత్తపోలీసు సూపరింటెండెంటును నియమిస్తున్నామని తెల్పారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గరాజీనామా

హైదరాబాద్, ఫిబ్రవరి 23

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం గవర్నర్‌కు కల్పుకొని తన మంత్రివర్గ రాజీనామాను సమర్పించారు. గవర్నర్ ఆ రాజీనామాలను ఆంగీకరించి కొత్త మంత్రివర్గం ఏర్పడే వరకు తాత్కాలిక మంత్రివర్గంగా పనిచేయవలసిందిగా కోరారు.

గవర్నర్‌తో సమావేశానంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్, విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి, మంత్రి శ్రీమతి నాగలక్ష్మి ఇదివరకే తమ రాజీనామా పత్రాలను పంపారని వాటిని గవర్నర్ ఆమోదించారని చెప్పారు.

కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు హోదాను గుర్తిస్తూ ఎలక్షన్ కమిషన్ ఒక నోటీసు జారీ చేయగలదని, అందువల్ల వారు మార్చి 1 నుండే శాసనసభ్యులుగా పరిగణింపబడగలరని తెల్పారు.

కొత్త మంత్రివర్గం ఎన్నుకు ఏర్పడుటన్న ప్రశ్నకు సమాధానంగా, కొత్త కాంగ్రెసు శాసనసభా పార్టీ తమ నాయకుని ఎన్నుకొన్న తర్వాత ఆ విషయం తేలుతుందని ఆయన అన్నారు.

ప్రత్యామ్నాయంకోసం ప్రజల అన్వేషణ

ఎన్నికల ఫలితాలపై శ్రీ లిమాయే వ్యాఖ్య

ఆంధ్ర బెంగాల్‌లలో మార్క్సిస్టుల వైఖరిపై విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

4 వ ఎన్నికల ఫలితం కాంగ్రెసు విధానాలపట్ల ప్రజల విముఖతను వెలగడాన్నీ, ప్రత్యామ్నాయంకోసం అన్వేషణనూ తెలియజేస్తున్నదని అని యస్. యస్. పి. ఛైర్మన్ శ్రీ మధులిమాయే శనివారంనాడు యిక్కడ వ్యాఖ్యానించారు.

ఆంధ్రలోనూ పశ్చిమ బెంగాల్‌లోనూ మార్క్సిస్టుపార్టీవారి హేతు విపరీతవైఖరి ప్రతిపక్షానికి చాలా నష్టం కల్గించింది అని కూడా ఆయన అన్నారు.

పాటిల్, చౌదరి, సుబ్రహ్మణ్యం మొదలైన కేంద్రమంత్రులు, అతుల్యఘోష్, మణి యస్‌వంటి కాంగ్రెసు ప్రముఖ నాయకుల ఓటమి పట్ల ఆయన తన సంతృప్తిని వ్యక్తం చేశారు. తాను వీరందరి అవినీతి చర్యలను పార్లమెంటులోనూ బైటా గూడా బాహాటంగా దుయ్యబట్టానని చెప్పారు.

చిన్నాభిన్నమైన నెహ్రూ వారసత్వాన్ని పట్టుకొని వ్రేలాడినందువల్ల, సోషలిజం గురించి సాధారణ రూపంలో తప్ప నిర్దిష్టంగా మాట్లాడని ఆయన పైవిధంగా శ్రీ మీనన్ ఓడిపోయారని శ్రీ లిమాయే వ్యాఖ్యానించారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకుల సమావేశం

లక్నో, ఫిబ్రవరి 23

ఉత్తరప్రదేశ్ ప్రతిపక్ష నాయకులు, ఇంకా పెంచెల్లు నేడిక్కడ సమావేశమై రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయమై చర్చలు జరిపారు.

ప్రతిపక్షాల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడితే అమలు జరుపవలసిన ఆమోదయోగ్యమైన కనీస కార్యక్రమాన్ని త్వరలో ప్రతిపక్ష పార్టీలు విడివిడిగా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.

ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రస్తుత ప్రభుత్వం వెంటనే రాజీనామా ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది.

కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాలకు పి. యస్ పి. మద్దతు

పార్టి వైఖరిని వివరిస్తూ నాయకుల వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడేందుకు పి. యస్. పి. ఆర్డంతుకు కల్పించబడేవని, ఆ ప్రభుత్వాలకు నిర్మాణాత్మక మద్దతు ఇవ్వగలదని, అయితే ఆ మిశ్రమ ప్రభుత్వాలలో భాగస్వామి కాకూడదని ఆ పార్టీ నాయకులు శ్రీ ప్రేమ్ ఛానన్, శ్రీ నాథ్‌పాయ్‌లు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు

నాల్గవ సార్వత్రిక ఎన్నికలకు ముందు పి. యస్. పి. విధాన నిరాయకసంఘం చేసిన తీర్మానాల ననుసరించి ఈ వైఖరి తీసుకోబడుతుందని పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌ఛానన్ వివరించారు.

పార్టి వైఖరిలో మార్పు ఉండబోదని, మార్చి 10 న జరిగే జాతీయకార్యవర్గ సమావేశంలో ఈ వైఖరిని మార్చుట ఉంటూ జరగదని, అప్పటికి రాష్ట్రాలలో ప్రభుత్వాల ఏర్పాటుకు తుదిరూపం కూడా ఇవ్వబడగలదని వారు తెల్పారు.

పార్టి వైఖరిని వివరిస్తూ, మిశ్రమ ప్రభుత్వాలు అటు కమ్యూనిస్టుల పరుకుపడికీలోనో, లేక జనసంఘం పరుకుపడికీంతో ఏర్పాటు చేయబడుతున్నాయని, ఆ ప్రభుత్వాలు పి. యస్. పి. విధానాలను, కార్యక్రమాలను అమలుపరచలేవని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

అటువంటి పరిస్థితుల్లో మిశ్రమ ప్రభుత్వాలలో పి. యస్. పి. భాగస్వామి కాకూడదని ఆయన తెల్పారు.

బెంగాల్‌లో శ్రీ అజయ్‌ముఖర్జీ ఏర్పాటుచేసే ప్రభుత్వాన్ని బలపరచగలదని ప్రాతిపదికపై మద్దతు ఇచ్చారని శ్రీ ప్రేమ్‌ఛానన్ చెప్పారు. అలాగే ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ఎస్. ఎస్. పి. ఏర్పాటుచేసే మిశ్రమ ప్రభుత్వాలకు తాము సహకార మందజేయగలమని హామీనిస్తూ చేశామని తెల్పారు.

ఎన్నికల ఫలితాలు తమకు సంతృప్తిని కల్గించాయని, లోక్ సభలో బలం పెరిగిందని ఆయన అన్నారు. శాసనసభలలో కూడా పి. యస్. పి. బలం గణనీయంగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలలో పి. యస్. పి. ఒక్కటే గణనీయంగా బలపడినదనే భావం సరియైనది కాదని ఆయన అన్నారు.

బీహార్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు యస్. యస్. పి. సంసిద్ధత

ఎస్. ఎస్. పి. కి వివిధ ప్రతిపక్షాల తోడ్పాటు

పాట్నా, ఫిబ్రవరి 28

సంయుక్త సోషలిస్టుపార్టీ తరపున నెగ్గిన శాసనసభ్యులు శ్రీయుతులు కర్పూరీఠాకూర్, చంద్రదేవ వర్మ, భోలాప్రసాద్‌సింగ్ నేడు బీహార్ రాష్ట్రగవర్నర్ శ్రీ అయ్యంగార్‌ను కలుసుకొని రాష్ట్రంలో ప్రభుత్వం యేర్పాటు చేయడానికి తాము సిద్ధంగావున్నామని తెలియజేశారు.

నిన్న రాత్రి యస్. యస్. పి కూడా భారతీయ జనసంఘపు ప్రతిపక్ష ఐక్యసంఘటన సమావేశం తర్వాత పర్యవసానంగానే వీరు నేడు గవర్నర్‌ను కలుసుకున్నారు. ఈ సంఘటనలో యస్. యస్. పి గాక, ఉభయ కమ్యూనిస్టుపార్టీలు, ఆర్. యస్. పి, సోషలిస్టు యూనిటీసెంటర్, జార్ఖండ్‌పార్టీ నుంచి విడివడిన ఒక గ్రూపు వున్నవి.

గవర్నరుతో తాము జరిపిన సంభాషణలు సంతృప్తికరంగా వున్నవనీ, కొత్త శాసనసభలో వివిధ పార్టీలు తమకు తోడ్పడుతూ వున్నందున తమ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్నేర్పరచగల స్థితిలో వుంది అని రాష్ట్ర యస్. యస్. పి వర్గానాయకు చెబుతున్నారు.

కొత్త శాసనసభలో సంఖ్యాబలం రీత్యా కాంగ్రెసు తరువాత స్థానం యస్ యస్. పి. దే.

ప్రతిపక్షాల సంప్రతింపులు

నిన్న సంయుక్త సోషలిస్టు, జనసంఘ, జనసంఘం, ఉభయ కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధుల మధ్య వివిధ స్థాయిల్లో రహస్యత్ ప్రభుత్వం నిర్మాణం గురించి చర్చలు జరిగాయి. కాంగ్రెసేతర ప్రభుత్వం దేనినైనాసరే బలపర్చడానికి సిద్ధమేనని పి. యస్. పి. ప్రకటించింది. ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ లోహియా నిన్ననే యిక్కడకు వచ్చాడు. ఆయన వివిధప్రతిపక్షపార్టీలవారితో జరిపిన తరువాత సమాలోచనలు జరిపారు.

ఆంధ్ర అసెంబ్లీ రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్ మూడవ శాసనసభను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఛాందిపేశ్ నేడు రద్దు చేశారు.



విశాలాంధ్ర

విద్యుత్ కార్మికుల సమ్మె

దాదాపు నెలరోజులుగా సమ్మెచేస్తున్న విద్యుత్ కార్మికులు తమ సమ్మెను విరమించారు. ఎస్. జి. వోల కరువుభత్యానికి - విద్యుత్ కార్మికుల కరువుభత్యానికి గల వ్యత్యాసాన్ని తొలగించటానికి ఒకనెల జీతం అడ్వాన్సుగా ఇచ్చేందుకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అంగీకరించింది. కరువు భత్యం లోని తేడాను 1967 ఎప్రిల్ నుండి తొలగించేవిషయమై సానుభూతితో పరిశీలించాలని ప్రభుత్వానికి సిఫారసుచేసింది.

ఈవిధంగా తమ కోర్కెలను సాధించుకోవటంతో, విద్యుత్ కార్మికులు తమ సమ్మెను విరమించారు.

నెల రోజులుగా సమైక్యంగా ఆందోళన జరిపి తమ కోర్కెలను సాధించుకున్న విద్యుత్ కార్మికులను అభినందిస్తున్నాము.

తమ 20 ఏళ్ళ "రామరాజ్య" ఫలితాన్ని అనుభవించి కాంగ్రెస్ నాయకమ్మన్యులు ఎనిమిది రాష్ట్రాలల్లో తుడిచిపెట్టుకొని పోయారు ప్రజల తిండి, బట్ట సమస్యలను, అలక్ష్యంచేసి దోపిడీ దొంగలకు స్వేచ్ఛ యిచ్చిన దుష్ఫలితాన్ని వీరు నేడు చవిచూస్తున్నారు పెరిగిపోయిన ధరల కనుగుణంగా అధికధరల ఎలవెన్సులను పెంచక కార్మికుల, మధ్యతరగతి ప్రజలను వీరు అష్టకష్టాలు పాలుచేసి నేడు వారి అగ్రహావేశాల పర్యవసానం అనుభవిస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులు పదవులలో కూచుని తమ స్వార్థాలను, తమ పార్టీ స్వార్థాలను నెరవేర్చుకోవడం ప్రధానంగాచూసుకున్నారే గాని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆవగింజంత ఆసక్తి చూపలేదు. అందుకే చివరకు తమ చేతి క్రింద ఉద్యోగులే సమ్మెలు చేయవలసిన పరిస్థితులను వారు కల్పించారు. సమ్మె పోరాటాలు మిన్నుముట్టి మీద పడేవరకు వారు తమ ప్రజావ్యతిరేక వైఖరినే అంటిపెట్టుకొని కూచున్నారు.

ఆంధ్రలో ఎన్నికలముందు జరిగిన ఎన్. జి. వోల సమ్మె అందుకు నిదర్శనంకాగా, నేడు విద్యుచ్ఛక్తి కార్మికుల కోర్కెల పట్ల కూడా వారు యిటువంటి తీవ్ర అలక్ష్యవైఖరినే అవలంబించారు.

విద్యుచ్ఛక్తి కార్మికులు కోరిన కోర్కెలలోనిర్హేతుకమైనదిఏదీలేదు. ఎస్. జి. వోలతో బాటు తమకు కూడా కరువు భత్యం విషయంలో న్యాయం కల్గించవలసిందిగా వారు కోరారు. ఎస్. జి. వోల కరువు భత్యానికి తమ కరువు భత్యానికి మధ్య ఉన్నఅంతరాన్ని తొలగించాలని అభ్యర్థించారు. కాని ఈ న్యాయమైన కోర్కెను ప్రభుత్వం పెడచెవిని పెట్టింది.

ఫలితంగా విద్యుత్ కార్మికుల సమ్మెనెలరోజులు సాగింది. 2 వేల మంది కార్మికులను ప్రభుత్వం అరెస్టు చేసింది. పరిశ్రమలకు వ్యవసాయానికి రాష్ట్రంలో ఎంతో నష్టం వాటిల్లింది. ప్రజలుకూడా అనేక బాధలకు లోనైయ్యారు. ఇందుకు బాధ్యత ప్రభుత్వానిదే తప్ప మరెవ్వరిదీకాదు

చివరకు కార్మికుల న్యాయమైన కోర్కెను ప్రభుత్వం అంగీకరించక తప్పలేదు

అదే సమయంలో కార్మికులపై విద్రోహ చర్యల ఆరోపణతో ఇంకా అరెస్టులు కొనసాగిస్తున్నట్టు వార్తలు అందుతున్నాయి. సమ్మెలో పాల్గొన్న కారణంగా కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోటానికి అధికారులు నిరాకరిస్తున్నారనికూడా వింటున్నాం. ఈవిధమైన రెచ్చగొట్టే వైఖరి ఫలితంగా పరిస్థితి తిరిగి విషమించవచ్చు.

కనుక ప్రభుత్వం ఈ దమన కాండను వెంటనే నిలిపివేయాలనీ, అరెస్టు చేసిన వారినందరిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలనీ కోరుతున్నాం. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక విధానాలకుయిదివరకే పేరుపడింది. తత్ఫలితంగానే రాష్ట్రంలో అనేక కార్మిక వివాదాలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయి అందుచేత యిప్పుడైనా ఇట్టి కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్తి చెప్పడం శ్రేయస్కరం.

హానోయ్ నదులలో మందు పాతరలు

అమెరికా ఘాతుకాలు

సైగాన్, ఫిబ్రవరి 23

అమెరికా నౌకాదళ యుద్ధ విమానాలునిన్న ఉత్తర వియత్నాం నదులలో మందు పాతరలను గుమ్మరించాయి. దక్షిణ వియత్నాం లోని దానాంగ్ వద్దగల అమెరికా సైనిక స్థావరంపై గెరిల్లాలు నిన్న దాడిచేసి అగ్నివర్షం కురిపించారు.

ఇక్కడికి ఈశాన్యంగా 390 మైళ్ళ దూరంలో దానాంగ్‌లోఉన్న అమెరికా సైనిక స్థావరంపై వియత్నాంగ్ గెరిల్లాలు నిన్న ఉదయం దాడిచేసి అగ్నివర్షం కురిపించారనీ ఈ పోరాటంలో 11 మంది అమెరికా సైనికులు మరణించారనీ 32 మంది గాయపడ్డారనీ అమెరికా సైనికప్రతినిధి ఒకరుచెప్పారు. ఈ స్థావరం అగ్నేయ భాగంపై గెరిల్లాలు అగ్నివర్షంకురిపించడంతో కొంతనష్టం వరకూ వినరవాణా నిలోపించబడిందని వారు తెలిపారు.

ఉత్తర వియత్నాంపై నిన్న 4 అమెరికా డిస్ట్రాయర్ యుద్ధ నౌకలు, ఒక క్రూయిజర్ యుద్ధనౌకా బాంబులు వేశాయని అమెరికా నౌకాదళ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

అమెరికా సప్తమ నౌకాదళంలో గల ఒకే ఒక అత్యంత పెద్ద యుద్ధనౌక క్రూయిజర్ కాన్ బెర్రాకు మాత్రమే 8" అంగుళాల ఫిరంగులు అమర్చి ఉన్నాయనీ, ఈనౌక 167 సార్లు ఉత్తర వియత్నాం మీదాగాలోకి కాల్పులు జరిపి, ఉత్తర వియత్నాం దారకాలు, పెట్రోలియం నిల్వలు, ఇంధన గిడ్డంగి ప్రాంతాలు, తీర దక్షిణ స్థావరాలు, వినాశ నిర్వాసక కేంద్రాలపై అగ్నివర్షం కురిపించిందనీ ఈ ప్రతినిధి చెప్పాడు.

తీరప్రాంతాన్ని రక్షిస్తున్న ఉత్తర వియత్నాం సైనికబలగాలు ఈ అమెరికా యుద్ధ నౌకలపై ఎదురుకాల్పులు సాగించాయనీ, కానీ దీనివల్ల తమ యుద్ధనౌకలకు ఎలాంటినష్టం వాటిల్లలేదనీ ఈ ప్రతినిధి అన్నాడు.

అమెరికా సప్తమ నౌకాదళం ఉత్తర వియత్నాంపై తన ఘాతకమైన దాడులను ఉధృతం చేసింది.

దానాంగ్ సైనికస్థావరంపై గెరిల్లాలు జరిపినదాడిలో వారు ఇంతకుపూర్వం ఎన్నడూ ఉపయోగించి ఉండని భారీ ఆయుధాలను ఉపయోగించారని ఈ ప్రతినిధి చెప్పాడు.

గెరిల్లాలు వేర్చిన యాటాలు పొరబాటున ఈ స్థావరం సమీపాన గల ఎమోగ్రామంలో పడడంవల్ల 30 మంది పౌరులు మరణించారనీ, 70 మంది గాయపడినారనీ ఆ ప్రతినిధి అన్నాడు.

కంట్రోల్ కమిషన్‌కు హానోయ్ నిరసన

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 23

అమెరికా నౌకాదళ యుద్ధవిమానాలు ఉత్తర వియత్నాంలోని నమలో మందు పాతరలను గుమ్మరించడంవల్ల నిరసన తెలుపుతూ ఉత్తర వియత్నాం ప్రభుత్వం నిన్న అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు ఒక వ్రతం పంపింది.

అమెరికా సామ్రాజ్యవాదుల ఈ యుద్ధ విస్తరణ దర్య శాంతిసంప్రదింపులనే దాని బూటకాన్ని బట్టబయలు చేసింది" అని హానోయ్ తనినిసనపత్రంలో వ్యాఖ్యచేసింది

చరిత్ర విధించిన తీర్పు

(3)

"కేరళలో 1965 లో మిమ్మల్ని చిత్తుచేశాం. ఇప్పుడు 1967 లో ఆంధ్రలో, బెంగాల్లో. దేశమంతటా మిమ్మల్ని చిత్తుచేస్తాం. మా రూపాలు లేకుండా నశింప చేస్తాం. అసలు మీతో కమ్యూనిస్టుపార్టీ అని పిలుచుకునే హక్కు లేదు. మేము మిమ్మల్ని అల్లా గుర్తించం. పిలవం. మేమే నిజమైన, నికార్సయిన కమ్యూనిస్టులం. అసలు ఎన్నికల అనంతరం మీరుండరు ... మీకసలు బలం లేదు. ఎన్నికల తర్వాత ఒకే ఒక కమ్యూనిస్టుపార్టీ మిగులుకుంది. అది మేము మా కమ్యూనిస్టుపార్టీ ..." ఇదీ మార్క్సిస్టు నాయకులు ఎన్నికలముందు గత సంవత్సరమంతా పాడినపాట; చేసిన హుంకరింపులు; ప్రదర్శించిన అహంభావం; అవలంబించిన ఎన్నికల వ్యూహం; వేసిన ఎత్తుగడలన్ని!

ఎన్నికలైనాయి, చరిత్ర తీర్పు చెప్పింది. ఆ తీర్పు ఏమిటో మీకూ మాకూ అందరికీ తెలుసు. ఎన్నికల ఫలితాలే పార్టీ బలానికి కొలబద్దగా ఎంచవలసిన మార్క్సిస్టులకూ ఇప్పుడు తెలుసు. మార్క్సిస్టులు కలలుగన్నట్టు కమ్యూనిస్టుపార్టీ తుడిచిపెట్టుకొని పోలేదు. అతి కొద్ది స్థానాలు మాత్రమే గావచ్చు లోక్‌సభలో ముందు ఉన్నది కమ్యూనిస్టుపార్టీ; ఆ తరువాత ఉన్నది మార్క్సిస్టు పార్టీ. దేశవ్యాపితంగా విస్తరించి ఉన్నది కమ్యూనిస్టుపార్టీ; ఆ విషయంలో రెండవస్థానంలో ఉన్నది మార్క్సిస్టుపార్టీ. చరిత్ర యిచ్చిన...కాదు...విధించిన ఈ తీర్పును నమ్రతతో అంగీకరించడానికి మార్క్సిస్టు నాయకులు యిప్పుడైనా సిద్ధంగా ఉన్నారా?... ఇక చదవండి!

"రివిజనిస్టులను కమ్యూనిస్టులని మేము గుర్తించము. కాంగ్రెస్‌ను ఎన్నికలలో వ్యతిరేకిస్తామంటున్నారు. గనుక వదే కానివ్వండి అంటున్నాం. కమ్యూనిస్టు ఉద్యమ బలం మాకే ఉంటుంది. కమ్యూనిస్టు సిద్ధాంతానికి పేర్కొనేశక్తి అది. సోషలిజం వాంఛించేవారికి ప్రతినిధుల్ం. అందువల్ల నిజమైన కమ్యూనిస్టు పార్టీనే ప్రజలు ఎన్నుకుంటారు. మేము నిజమైన కమ్యూనిస్టులం. పార్టీ పోరాట ఐటిను వారసులం...

—మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి
శ్రీ మోటూరు హనుమంతరావు
నవంబరు 30, విజయవాడ పత్రికా గోష్ఠిలో
'జనశక్తి' 1—12—1966

"1965 లో కేరళ ఎన్నికలలో మేము ఈ ప్రాతిపదికనే పూర్తి రివిజనిస్టులు నిరాకరించారు. ఫలితం జగద్విదితం. మా పార్టీ ప్రధాన రాజకీయ పక్షంగా మారింది రివిజనిస్టుపార్టీ దాదాపు తుడిచిపెట్టుకొని పోయారు..... మా పార్టీ బలమంతో రివిజనిస్టుపార్టీ బలమంతో దీనివల్ల తేలింది.

—శ్రీ నండూరి ప్రసాదరావు
"ఎవరిని గొంతెమ్మ కోర్కెలు" అన్న వ్యాసంలో
జనశక్తి 8.12.1966.

"అయితే రివిజనిస్టులు దీనితో గుణపాఠం నేర్చుకుంటారా? సందేహమే - ఎన్నికల బెంగాల్లో నైతం 1965 కేరళలోలాగ ధరావతులు కోల్పోతేనే తప్ప వారికి జ్ఞానోదయం కలక్కపోతే అని వారితప్పే - మనం వారికెలా తోర్పడగలం?... శ్రీపోదినాథదాసుగారికి ధరావతుమూడా ప్రజలు దక్కనివ్వరనే ఒక మాటుంది. ప్రజల చైతన్యంపట్ల మాకు విశ్వాసం ఉంది..."

—బెంగాల్ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి
శ్రీ ప్రమోద్‌దాస్ గుప్త,
నవంబరు 27 వ తేదీన కలకత్తా బహిరంగసభలో
చేసిన ప్రసంగం, జనశక్తి 11-12-66. పేజీ 3.

"నాటికీ వీరు కమ్యూనిస్టుపార్టీ పాత ఎన్నికల గుర్తును మోసుకు తిరుగుతున్నారంటే ఎలక్షన్ కమీషనర్ కరుణా కటాక్షం వల్లనే...నిర్మాణ రీత్యాగాని సిద్ధాంత రీత్యాగాని కమ్యూనిస్టులుగా తమను తాము నిలబెట్టుకోటానికి వారికెలాంటి హక్కులేదు."

—మార్క్సిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక,
పేజీ 38 తెలుగు ప్రతి.

"భారతదేశం నేడు గొప్ప పరీక్ష సమయంలో ఉన్నది. నకైన రాజకీయ పంథాను తీసుకున్నవారే నిజమైనవారు. తతిమ్మా వారంతా ప్రజలను మోసం చేయడానికి ఏమి చెప్పినా ఆచరణలో కాంగ్రెస్‌వారి కాళ్ళకు మొక్కి పతనమవుతారు. కాంగ్రెస్ అనుకూల విధానాలను అనుసరిస్తూ ఎర్రజెండా చేత పట్టి కమ్యూనిజం పేరుతో ప్రజలను మోసగించుతున్న రివిజనిస్టులగతీ అంతే కాగలదు."

శ్రీ మోటూరు హనుమంతరావు,
విజయవాడ బహిరంగసభ ప్రసంగం
జనశక్తి 17—2—67

"రాజకీయంగా వతనమైపోయిన యీ రివిజనిస్టులకు ప్రజలే కేరళలో చెప్పినట్లు అన్నిచోటా గుణపాఠం చెప్పుతున్నారనే విశ్వాసం నాకుంది.

—అదే సభలో శ్రీ మోటూరి హనుమంతరావు,

"ఈ ఎన్నికలలో రివిజనిస్టులు అతినగ్నంగా, హీనంగా కాంగ్రెస్‌కు తైవాతిలుగా బయటపడ్డారు...నీళ్లు చేయనివేరయా తప్పుడుపనేలేదు. ఈకమ్యూనిస్టు ఉద్యమ విద్రోహులు చేయని అపరాధమంటూ లేదు...సమాజంలో మాకీ కమ్యూనిస్టు మరీ నీచుడు అన్న వాక్కు నిజమని అనతికాలంలోనే...రివిజనిస్టులు నిరూపించుకున్నారు...రివిజనిస్టుల సిద్ధాంతం. రాజకీయం పాలక వర్గాన్ని వల్లకీలో మోసేవికాగా వారి ఎన్నికల ఎత్తుగడ అందుకు భిన్నమైనది కాదని ఇప్పుడు రుజువు చేసుకున్నారు...ఎన్నికలలో కాంగ్రెస్‌వార్కి కిలంటుల వలె తోడ్పడుతూ రివిజనిస్టులు సృష్టించే పచ్చి అబద్ధాలను నమ్మకండి - చీకటిపుడుగులను త్రోసివుచ్చినట్లు వారిని త్రోసివుచ్చండి.....

—శ్రీ మోటూరు హనుమంతరావు
స్వదస్తూరి సంపాదకీయం,
జనశక్తి, 21.2.67.

"....ప్రజల ఆంతరంగంలో దాంగేయుల్ని, ప్రభుత్వాన్ని తెల్యాగొట్టగల్గుతాయి"

—ఇసుకపల్లి మృతవీరుల సభలో
శ్రీ బసవపున్నయ్య,
జనశక్తి 14-5-66.

కాంగ్రెస్ అనుకూల ఎత్తుగడలతో ఈ ఎన్నికలలో రివిజనిస్టులు తమ రాజకీయ మరణ శాసనాన్ని కూడా లిఖించుకుంటున్నారు...

—శ్రీ మాకినేని బసవపున్నయ్య,
యు.ఎస్.ఐ. విలేకరికిచ్చిన ప్రత్యేక
ఇంటర్వ్యూ జనశక్తి 15-2-67

"రివిజనిస్టులు ఈ ఎన్నికలలో పూర్తిగా పరాభవం చెందుతారు...మా బలం బాగా పెంచుకోగలుగుతే మా విశ్వాసం ... ఓట్లు యిచ్చేది ప్రజలు, తెచ్చేది కేడర్ గదా? ఈ దృష్ట్యా మా విజయంపట్ల మాకు అత్యంత విశ్వాసం ఉంది... అవిభక్త పార్టీకి వారసులం మేమే! ఆ విషయం మేము చెప్పడం మాత్రమే కాదు ... ఇక మేమే కమ్యూనిస్టు పార్టీ అని చెప్పే విషయానికి ప్రత్యక్ష నిరసనం కావాలనుకున్న వారికి ఎన్నికలు ఒక రుజువుగా పనికి వస్తాయి. ఈ విషయం కేరళలో రుజువైంది... ఆంధ్రలోకూడా అదే పరిస్థితి అనడానికి నిన్నటి రాజేశ్వరరావు ప్రకటనకన్నా వేరే రాక్షం అవసరంలేదు"

—అదే ఇంటర్వ్యూలో

అమెరికా శాంతి ప్రవచనాల బూటకం

పొడ్గార్ని నిశిత విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 28

అమెరికా శాంతి ప్రవచనాలు పూర్తిగా కపటనాటకం, అవాస్తవికం. ఉభయ వియత్నాంల మధ్య నిస్పృహిక మండలంలో అమెరికా వైమానిక, నౌకాదళ బలగాలుబాంబులు వేసి ధ్వంసం చేయడం ఈ విషయాన్ని రుజువు చేస్తున్నది అని సోవియట్ అధ్యక్షులు పొడ్గార్ని నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

మూడు లోజులపాటు సోవియట్ పర్యటించేందుకై నిన్న ఇక్కడికి వచ్చిన ఇథియోపియా రాజు హైలెసిలాసీ గౌరవార్థం క్రెమ్లిన్ భవనంలో జరిగిన విందు సందర్భంలో పొడ్గార్ని ప్రసంగిస్తూ పై విధంగా స్పష్టంచేశారు.

ఉత్తర వియత్నాం యుద్ధ విస్తరణను అమెరికా తీసుకున్న తాజా చర్యలను ఆయన నిశితంగా ఖండించారు. అమెరికా తీసుకున్న ఈ చర్యలు వియత్నాంలో యుద్ధ విస్తరణకై నైరోన్న కొత్త ఉన్మత్త చర్యలని సోవియట్ పత్రికలు విమర్శించాయి.

పొడ్గార్నో తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు:

"ఉత్తర వియత్నాంలో అగ్నివర్షం కురిపించడానికి అమెరికా సిద్ధమవుతున్న నిర్ణయాలతో తాను వియత్నాంలో శాంతి కాంక్షిస్తున్నట్లు విస్తృత ప్రచారం చేసిన శాంతి ప్రతిపాదనలు ఎన్ని బూటకం, కపటనాటకం అని మరొకసారి ప్రపంచానికి రుజువైంది. అమెరికా జేబురుమాలు దాంట్లు దాగులను విరమించి, దూరప్రమాణ చర్యలన్నింటినీ నిబంధనపరచేసిన పక్షంలో అమెరికాతో సంభాషణలకు సిద్ధమేనని ఉత్తర వియత్నాం ప్రభుత్వం ఇటీవల తన విదేశాంగ మంత్రిద్వారా ప్రకటించింది.

ఈ నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను మేము పూర్తిగా బలపరుస్తున్నాం.

వియత్నాం ప్రజాస్వామికరిపబ్లిక్, దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటనలు అనుసరిస్తున్న వైఖరి వియత్నాం సమస్యా పరిష్కారానికి న్యాయమైన ప్రాతిపదికను కన్పిస్తున్నదని మేము నమ్ముతున్నాము" అని ఆయన ఉద్ఘాటించారు.

వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యత ఆవశ్యకత

ఎన్నికల పరిస్థితిపై 'న్యూ ఏజ్' సమీక్ష

దేశాన్ని ఏకధృవాధిపత్యంతో పాలిస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టికి ఈ సారి సార్వత్రిక ఎన్నికలు పెద్ద భూకంపంలా పరిణమించాయి. కాంగ్రెస్‌పార్టీ తాను ఇంతటి ఘోరపరాజయాలు పొందుతానని కలలో కూడా ఊహించలేదు. ప్రజలూ తాము కాంగ్రెసును ఇంత పెద్ద దెబ్బతీయగలమని అనుకోలేదు. నేడు కాంగ్రెస్ నిర్మాణం పూర్తిగా కదలిపోయాయి. దానికి ఏ కొద్ది ప్రతిష్ఠనున్న అది పూర్తి అస్తవ్యస్తమైంది. అది ఇప్పటికే పలు భాగాలుగా సంపాదించుకో గలిగినంతమాత్రాన, కాంగ్రెస్ గతకాలానికి చెందిన పార్టీగా రుజువయిందనే సత్యాన్ని, కాదనాన్ని వారించేందుకు దానికి నైతికంగా గాని, రాజకీయంగాగాని హక్కులేదనే వాస్తవాన్ని కాదనడానికి వీలులేదు. కాంగ్రెస్ అధ్యక్షులు నలుగురు ముఖ్యమంత్రులు, కొన్ని డజన్లమంది కేంద్ర, రాష్ట్ర మంత్రులతోనూ అనేకమంది కాంగ్రెస్ అగ్ర నాయకులు ఓడిపోవడం తనకు కాంగ్రెసును ప్రజలు ఎంత ద్వేషించుకొంటున్నారో నిరూపిస్తున్నది. తెలుసుకోవాల్సిన కోరికికి, విచారానికి, ప్రజా వ్యతిరేక నేరాలకు పెట్టిన పేరయిన కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఈనాడేమంటుంది? అది సరియైన గుణపాఠాలు నేర్చుకుంటుందనే భ్రమలు మాకు లేవు.

అధికారంలోవున్నఒకపార్టీ అమెరికా ఆదేశాలనుశిరసావహిస్తూవుంటే, జాతిగౌరవప్రతిష్ఠలతో, ప్రజాస్వామ్యంతో ప్రజల హక్కులతో చలగాటం ఆడుతూవుంటే, విదేశీ స్వదేశీ గుత్తపెట్టుబడి దాదులకు ఉడిగం చేస్తూవుంటే, ప్రజలను పీడిస్తూ వారినిదోచేయడానికి సంపూర్ణ స్వేచ్ఛ ఇస్తూవుంటే ఆపార్టీ అనతికాలంలోనే అందుకు శిక్ష అనుభవించకుండా పుంజుకోవాలని ఎన్నికలు రుజువు చేశాయి.

ఈ దఫా ఎన్నికలు కాంగ్రెసు తగిన శిక్ష విధించాయి. ఈ విషయంలో అనుమానాలేమైనా వుంటే, ప్రజలు కాంగ్రెస్‌పట్ల వాతిన్నంకన్న కొద్దిగా కలుచూపు చేశామని చెప్పవలసివుంది ఎందుకంటే, కాంగ్రెసును విధించవలసింది నరణశిక్ష: అంటే అతిచారంవుంటి పూర్తిగా గెంటి వేయడం.

కేరళ, తమిళనాడులో కాంగ్రెసు ఇంచుమించు తుడిచి పెట్టుకుపోయింది. కొన్ని రాష్ట్రాలలో, ముఖ్యంగా ఎర్రపు బెంగాల్ వీధుల రాష్ట్రాలలో కాంగ్రెసు పెకారిటీ కోల్పోయింది. రాజస్థాన్, ఒరిస్సాలలో మాత్ర పరిస్థితి ఇదే. ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికల తుదిపరిణామాలు మాత్ర కాంగ్రెస్‌ను మరింత తీవ్రమైన కకావికలం రావచ్చు. లోక్‌సభలో కాంగ్రెసును పెకారిటీ రావడం ఇంకా అనుమానాస్పదంగా వుంది. కాని, కాంగ్రెస్ మద్దతునిచ్చేవారు ఎక్కువ మంది కలిసి మొత్తంపై ప్రాధాన్యమైందనే విషయంలో ఎటువంటి సందేహాలు లేవు. కాంగ్రెసుపార్టీదురికొంతకాలం అధికార పీఠం పట్టుకొని వేలాడుతూ వుండవచ్చు. కాని తన పథకాలను పూర్తిగా మార్చుకుంటే తప్ప, అది ఆ విధంగా నడవడానికి అంటిపెట్టుకొని వుండటంవల్ల ప్రజల సమస్యలు మరింత తీవ్రమవుతాయి.

కాంగ్రెస్ నాయకులు గడచిన దిగడం కన్న, దేశాన్ని తమతోపాటు అధోగతికి తీసుకు పోవడానికే నిరయించుకోవచ్చునని విషయాన్నిమాత్ర తోసివేయలేము. ఎన్నికల తరువాతరం ఏర్పడ్డ ఈ అనిశ్చితస్థితి అమెరికా జోక్యానికీ, ఒత్తిడికి మంచి అవకాశమిస్తున్నది.

ఎన్నికల అనంతర పరిస్థితిలోని వాస్తవాలను మనం చూడకుండా కళ్ళుమూసుకోరాదు. ఈపరిస్థితిలోవున్న మంచి ఏమిటంటే ఇది గొప్ప సదవకాశాలకు తావిస్తున్నది. కాని, అదే సమయంలో ఈ పరిస్థితి అతి ప్రమాదకర పరిణామాలకు దారి తీయవచ్చు.

దేశం ఒక అనిశ్చితమైన, అత్యంత జటిలమైన దశలో ప్రవేశించిందని అంగీకరించక తప్పదు. మన రాజకీయ జీవితంలో ఒక శకం పూర్తి అయింది.

కాంగ్రెసు వ్యతిరేక ప్రజా వెలువడినా, సంఘటిత వామపక్ష ప్రజాస్వామిక ఉద్యమానికి మధ్య ఒక పెద్ద అఘాతం వుంది. ఈ అఘాతం మూలంగా, జనసంఘ్, స్వతంత్ర పార్టీల లాంటి మితవాద, మతవాద అభివృద్ధి నిరోధక శక్తులు కాంగ్రెసు దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలలో పెల్లుబికిన ఆగ్రహావేశాల ఆధారంతో పైకి వస్తున్నాయి.

పరిస్థితులలోని చెడు ఏమిటంటే ఈ మితవాద అభివృద్ధినిరోధకశక్తుల బలం. ఇవి కాంగ్రెస్ సంస్థలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగంలోను బాగాపాదుకొనివున్నాయి, శిబిరాలవద్దలో వున్న కాంగ్రెస్‌లోనూ, ఈ అభివృద్ధినిరోధక పార్టీలలోనూ, మితవాద అభివృద్ధినిరోధక శక్తుల ఒత్తిడి ఇప్పుడు విపరీతంగా హెచ్చుతుంది. కాంగ్రెస్పార్టీ ఈపాటికే అభివృద్ధినిరోధకులు, లొంగుబాటు దారుల పెత్తనంలో వున్నందువల్ల ఈ దుష్ట శక్తులబ ఒత్తిడి దానిపై మరింత పని చేయడానికి వీలుంది. ఇంతేకాదు, రాష్ట్రాలలో ప్రజాదరంపొందిన కాంగ్రెసేతర పార్టీల ప్రభుత్వాలను సహించగల ఉదాత్త కాంగ్రెసుకు ఏనాడూలేదు. 1957-59 లో అది కేరళలో ఏమి చేసిందో మనకు తెలుసు.

ప్రస్తుత కిష్ట పరిస్థితిలోని మంచి, చెడులను రెంటిని మనం ప్రశాంతంగా పరిగణనలోనికి తీసుకోవాలి. మనం అన్ని వామపక్ష ప్రజాస్వామిక శక్తులను ఎలా సమీకరించి పరిణవరచాలో తెలుసుకోవాలి. ఎన్నికల అనంతర పరిస్థితికిఅనుగుణమైనవూర్పులతో కాంగ్రెస్‌ప్రభుత్వానికి వ్యతిరేకంగామనపోరాటాన్ని ముందుకు తీసుకొనివెళ్లాలి. ఈనందర్భంలో విధానానికి సంబంధించిన సమస్యలు ముఖ్యంగా ప్రజలజీవితానికి, దేశస్వాతంత్ర్య గౌరవ ప్రతిష్ఠలకు సంబంధించిన సమస్యలు ప్రజాసమీకరణకు మన ప్రధాన వేదికలు కావాలి. కేరళ, పశ్చిమబెంగాల్, బీహారు రాష్ట్రాలలో వామపక్షం వైపుకు మొగ్గుచూపే కాంగ్రెసేతర ప్రజాస్వామిక ప్రభుత్వాలు పరిస్థితులను మలచడంలో చరిత్రాత్మకపాత్ర వహించగలవు.

ఐక్యత మనబలం. విచ్ఛిత్తి అనైక్యత మన శత్రువులు. ఐక్యత, ఐక్య ప్రజాకార్యాచరణ అవసరమని ఎన్నికల అనంతర పరిస్థితి మేల్కొల్పుతూవుంది. మన ముందున్న కర్తవ్యాల నిర్వహణకు, పరీక్షా సమయాన్ని ధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో ఎదుర్కొనడానికిసమాయత్తపడాలి.

ఫిబ్రవరి. 24 సంపాదకీయం

6 మాసాల్లో కాంగ్రెసుపార్టీ సర్వనాశనం

డాక్టర్ లోహియా జోస్యం

పాట్నా, ఫిబ్రవరి 27

ఈసార్వత్రిక ఎన్నికల్లో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసు మైనారిటీలోకి నెట్టబడిందనీ, కొలది మాసాల్లో దేశంలో ఉనికిపెట్టుక పోతుందని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా నేడిక్కడ అన్నాడు ఇందుకు 6 లేక 10 మాసాలు మాత్రమే సమయంపడుతుందని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్ తమ పార్టీకి వచ్చిన పరిణామాలవల్ల కలిగిన అసంతృప్తిని బీహార్ పరిణామాలు పోగొట్టినందుకు శ్రీ లోహియాసంతోషాన్ని వెల్లడించారు.

బీహార్‌లో కాంగ్రెసే తర ప్రభుత్వాన్ని నడుపుతున్న అవకాశాలను గురించి రేపు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులతో శ్రీ లోహియాతో చర్చలు జరుపుతారు.

లోహియా ప్రధానంగా తమ పార్టీ కార్యకర్తలతో సంప్రదించి తదుపరి ఇతర ప్రతిపక్షాల నాయకులను కలుసుకుంటారని శ్రీ కర్పూరీఠాకూర్ యం. యల్. ఎ. యస్. యస్. పి. పత్రికల వారితోచెప్పారు.

తాము భావించినట్లు ఉత్తరప్రదేశ్‌లో తమపార్టీ ద్వితీయ ప్రధాన ప్రతిపక్షంగాకాక తృతీయ ప్రధాన ప్రతిపక్షంగా వచ్చినందుకు శ్రీ లోహియా విచారాన్ని వెల్లడించారు.

తెలుగు నవలలకు బహుమతులు

నవ్య సాహితీ సమితిచే

హైదరాబాద్, ఫిబ్రవరి 27

నవ్య సాహితీ సమితి ఏర్పాటుచేసిన నవలికల పోటీలో ఈ క్రింది రచయితలకు బహుమతులు ప్రకటింప బడినవి.

శ్రీ ఇచ్చాపురము రామచంద్రము. (పెక్కులి) వ్రాసిన "అంతర్వాహిని" అను నవలికకు ప్రథమ బహుమతిగా 150/- రూపాయలు

శ్రీపుదిరత్నప్రసాద్ (ఆకాశవాణి, హైదరాబాద్) వ్రాసిన ఆవలి తీరాలు" అను నవలికకు ద్వితీయ బహుమతిగా 100/- రూపాయలు.

వ్యాఖ్యలు-విమర్శలు

ఎవరిది తొందరపాటు?

"ఆంధ్ర ఎన్నికల పరిణామాలు రాష్ట్రంలోని ప్రజాతంత్రశక్తులన్నిటికీ ఒకకనువిప్పు. అత్మ విమర్శనా దృష్టితో వినమ్రతతో తాము అవలంబించిన ఎత్తుగడలను పరిశీలించుకోవలసిన అవసరాన్ని ఇవి తెలియజేస్తున్నవి. దేశ భవిష్యత్తుపట్ల, ప్రజాతంత్ర శక్తులపట్ల తమ విప్లవ బాధ్యతను గుర్తించే శక్తులన్నిటి కర్తవ్యం ఇదే."

అని 24 వ తేదీ విశాలాంధ్ర సంపాదకీయంలో చేసిన హెచ్చరిక కమ్యూనిస్టులతో సహా ప్రజా శ్రేయస్సు కోరే వారందరికీ వర్తించుతుంది. కేరళ, బెంగాల్, మద్రాసు లాంటి అనేక రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీ ఘోరపరాజయం పొందగా, ప్రజాతంత్ర శక్తులలో అనైక్యతే ఆంధ్రలో కాంగ్రెసు గెలుపుకు కారణమని తెలుపుతూ విప్లవబాధ్యతను గుర్తించేవారందరూ వినమ్రతతో ఆత్మవిమర్శన చేసుకోవాలని కోరడం జరిగింది

సహేతుకమైన ఈ విజ్ఞప్తి నైతం ఎందువల్లనో పిడివాద నాయకమ్మన్యులకు కోపకారణమయింది. శ్రీ నండూరి ప్రసాదరావు 23 తేదీ జనశక్తిలో వ్యాసం వ్రాస్తూ ఇలా ఆక్రోశం వెల్లడించారు:

"విశాలాంధ్ర సంపాదకుడు ఆలోచనకూ సమీక్షకూ తెలివి, పరిజ్ఞాలు ప్రకటించ బడుకూపుండగనే పాపపుణ్యాల నిర్ణయం జేసివేశారు. యమధర్మరాజైనా కాస్త చిత్రగుప్తచిట్టాలు వెతికి, ఆమూలాగ్రం పరిశీలించి గాని పాపపుణ్యాముల నిర్ధారణచేయడు. కాని విశాలాంధ్ర సంపాదకుడు ఆ యమధర్మరాజుకు మించిపోయాడు. దేవాంతకుడు సినిమాలోని కొత్త యముడికి నమస్కారమే అని పించుకోవాలనుకున్నాడు"

పురాణాల్లోని యమధర్మరాజుతో

మార్చి 6వ తేదీనాటికి కేరళలో మంత్రివర్గం

ఐక్యసంఘటన శాసనసభ నాయకుడుగా శ్రీ నంబూద్రిపాద్ ఎన్నిక

తిరువనంతపురం, ఫిబ్రవరి 27

మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ నాయకత్వాన కేరళలో మార్చి 6 వ తేదీన ఐక్యసంఘటన మంత్రి వర్గం ప్రమాణస్వీకారం చేయనున్నది.

నేటి రాత్రి 7 గంటలకు ఐక్యసంఘటనలోని 7 పార్టీల నాయకులు కేరళ గవర్నర్ భగవాన్ సహాయను కలుసుకున్నారు. వారి ఐక్యసంఘటనను 117 మంది సభ్యులు బలపరుస్తున్నారనీ, వారు శ్రీ నంబూద్రిపాద్‌ను నాయకుడుగా ఎన్నుకున్నారని గవర్నర్‌కు తెలియజేశారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసేందుకు తమ తరపున శ్రీ నంబూద్రిపాద్‌ను ఆహ్వానించవలసిందిగా కోరుతూ గవర్నర్‌కు సమర్పించిన లేఖపై ఐక్యసంఘటనలోని పార్టీల నాయకులందరూ సంతకాలు చేశారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయమని గవర్నర్ తనను కోరారనీ, మార్చి 2, 3 తేదీలలో తాను మంత్రివర్గ జాబితాను సమర్పిస్తానని శ్రీ నంబూద్రిపాద్ పత్రికల వారితో ప్రసంగిస్తూ అన్నారు.

మంత్రివర్గంలో ఎంత సంఖ్యవుంటుందని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ తానింకా ఆవిషయానికి తుది రూపమివ్వలేదని, అందుకు కొంత వ్యవధి తీసుకుంటుందని ఆయన అన్నారు.

ఐక్యసంఘటనలోని పార్టీలన్నింటికి ఒక శాసనసభ పార్టీ ఉంటుందా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ అన్ని పార్టీలు కలిసి సంయుక్తంగా పని చేస్తాయనీ, అయితే సభకు ఒకే నాయకుడు ఒకే చీఫ్‌విప్ ఉంటారని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

మంత్రులందరితోపాటు, అన్ని పార్టీల నాయకులప్రాతినిధ్యంతో ఒకసమన్వయకమిటీ ఏర్పడుతుందన్నారు. ఈసమన్వయ కమిటీకి ఒక కన్వీనరు ఉంటారనీ, 117 మంది సభ్యులతోను సంయుక్త సమావేశాలు జరుగుతాయనీ, అయితే విధానాలకు సంబంధించిన నిర్ణయాలను ఒక్క సమన్వయ కమిటీ మాత్రమే చేస్తుందని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఒకే శాసనసభ పార్టీ ఉండాలనటంగానీ లేక నిర్ణయాలు ఉమ్మడిగా తీసుకోవలసిన చెప్పడంగానీ సమంజసం గాదన్నారు.

రాజభవన్‌లో గవర్నర్‌తో 20 నిమిషాల పాటు 7 పార్టీల నాయకులు చర్చలు జరిపారు. తమపరి గవర్నర్ వారికి తేనీటి విందు ఇచ్చారు.

శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ (మార్క్సిస్టు) శ్రీ యం ఎస్. గోవిందన్ నాయర్ (కమ్యూనిస్టు) శ్రీ సి కాచన్. మహమ్మద్‌కోయా (ముస్లింలీగ్) శ్రీ పి. ఆర్. కురూప్ (యస్. యస్. పి.) శ్రీ యం. మందురన్ (కె. యస్. పి) శ్రీ టి. కె. దివాకరన్ (ఆర్. యస్. పి) శ్రీ వి. పిళ్లింగ్‌టన్ (కర్షకతొజిలాలీపార్టీలు గవర్నర్‌కు కలుసుకున్నారు.

కేరళలో 13 గ్గురు మంత్రులు

తిరువనంతపురం, ఫిబ్రవరి 28

కేరళలో ఐక్య సంఘటన తరపున శ్రీ నంబూద్రిపాద్ ఏర్పాటుచేయనున్న మంత్రి వర్గంలో 13 సభ్యులు వుంటారని ఐక్య సంఘటన ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

మంత్రివర్గంలో మార్క్సిస్టులు నలుగురు కమ్యూనిస్టులు ఇద్దరు. యస్. యస్. పి., లీగ్ సభ్యులు ఇద్దరు. ఆర్. యస్. పి., కె. యస్. పి., కె. టి. పి. సభ్యులు ఒక్కొక్కరు చొప్పున వుంటారు.

మంత్రుల పేర్లు

మార్క్సిస్టుపార్టీ తరపున శ్రీ నంబూద్రిపాద్, శ్రీమతి గౌరీఖాన్, కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ ఎమ్. ఎస్. గోవిందన్‌నాయర్, శ్రీ టి. వి. థామస్, లీగ్ తరపున శ్రీ మహ్మద్ కోయా, శ్రీ అహ్మద్ కుట్టెక్కర్, ఎస్.ఎస్.పి. తరపున శ్రీ కె. ఆర్. కురూప్, శ్రీ కె దామోదరన్‌పోట్టి. ఆర్.ఎస్.పి. తరపున శ్రీ టి. కె. దివాకరన్, కె. టి. పి. తరపున శ్రీ వి. పిళ్లింగ్టన్, కె. ఎస్. పి తరపున శ్రీ మొత్తమ్ పిండురన్ మంత్రివర్గంలో సభ్యులుగా వుంటారన్నని తెలుస్తున్నది.

స్వీకరుగానున్న ఎస్. ఎస్. పి.కి చెందిన స్వీకరు పదవి ముస్లింలీగ్‌కు ఇస్తారు.

కొత్తమంత్రివర్గం మార్చి 6 న ప్రమాణస్వీకారం చేస్తుంది.

రాజస్థాన్ శాసనసభ రద్దు

జైపూర్, ఫిబ్రవరి 28

రాజస్థాన్ శాసనసభను రాష్ట్ర గవర్నరు డాక్టర్ సంపూర్ణానంద్ నేడు రద్దుచేశారు.

కమ్యూనిస్టులు ఒక గ్రామంలో సంఘటనను అగ్నిప్రమాదంలో ఒక బాలుడు మరణించాడు.

కేరళలో సల్గురు ఇండిపెండెంట్లు ఐక్యసంఘటన పార్టీలలో చేరిక

తిరువనంతపురం, ఫిబ్రవరి 28

కేరళ శాసనసభకు ఎన్నికైన ఆరుగురు ఇండిపెండెంట్లలో నల్గురు తమను బలపరచిన ఐక్యసంఘటనలోని ఆయా పార్టీలశాసనసభ పక్షాలలో చేరారు.

మార్క్సిస్టులు బలపర్చగా గెలిచిన శ్రీ కె. నాయర్, శ్రీ ఎం. కె. ఎ. హమీద్ మార్క్సిస్టు శాసనసభాపక్షంలో చేరారు.

తోడుపూజ నియోజకవర్గంనుండి ఎన్నికైన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ. కె సి. జకారియా కమ్యూనిస్టుపార్టీ సహకారంతో గెలిచారు. ఆయనశాసనసభాకమ్యూనిస్టుపక్షంలో చేరారు. అలాగే శ్రీ కమలియామ్ శాసనసభా ఎస్. ఎస్. పి. పక్షంలో చేరారు.

బందరులో విద్యుత్ కార్మికుల అరెస్టు

మచిలీపట్టణం, ఫిబ్రవరి 27

గత 39రోజులుగా జరుగుతున్న విద్యుత్ కార్మికుల సమ్మెపరిశీలనంగా బందరులో రెండు రోజులుగా లైట్లు, నీరు లేక ప్రజలు బాధపడ్తారు. విద్యుత్ కార్మికుల కోర్కెలను బలపరుస్తూ వివిధ కార్మికసంఘాల ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. నేడు పోలీసులు 22 మంది విద్యుత్ కార్మికులను అరెస్టు చేశారు. అరెస్టయిన కార్మికులలో లైన్‌మెన్ స్పెక్టర్ శ్రీ ఎ. అప్పారావు, లైన్‌మెన్ యస్. వేణుగోపాలరావు, హెల్పర్ కె. రంగయ్య వున్నారు.

సూజివీడులో 20 మంది విద్యుత్ కార్మికుల అరెస్టు

నూజివీడు, ఫిబ్రవరి 27

నేటి ఉదయం నూజివీడు కేంద్రంలోని విద్యుత్ కార్మికులు 20 మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో శ్రీ యల్. రాములు, కె. వీరయ్య, జి సూర్యనారాయణ కూడా వున్నారు.

బెయిలుపై కావలి విద్యుత్ కార్మికసంఘ అధ్యక్షుని విడుదల

కావలి, ఫిబ్రవరి 27

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మికసంఘం శాఖ కావలి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. సుబ్బయ్యను చేశ రక్షణ నిబంధనల క్రింద జూనెల 24 న అరెస్టుచేసి, నేడు బెయిలుపై విడిచిపెట్టారు.

కేరళలో సుస్థిరపాలన తథ్యం: ఐక్య సంఘటన నాయకుల వాగ్దానం

తిరువనంతపురం ఫిబ్రవరి 27

కేరళలో ఇక సుస్థిరపాలన నెలకొనగలదని, అస్థిరత ఇప్పుడు కేంద్రానికి మారుతున్నదని నేడిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎమ్ ఎన్, గోవిందన్‌నాయర్ ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఐక్యసంఘటన తరపున ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించిన వివిధ పక్షాల నాయకులంతా సంఘటన ఐక్యతను కాపాడగల మని ప్రజలకు వాగ్దానం చేశారు.

ఐక్యసంఘటన నాయకుడుగా ఎన్నికైన శ్రీ నంబూద్రిపాద్ తొలుత ప్రసంగిస్తూ, ఐక్యసంఘటన మంత్రివర్గం మార్చి 6 న ఏర్పడగలదని తెలిపారు.

సంఘటనలోని ఐక్యత కాలక్రమంలో పరిణత వృద్ధిచెందగలదని ఆయన వక్కాణించారు.

ఐక్యసంఘటనలోని సభ్యులకు ఐక్యత ప్రాతిపదికపై సంఘటన శాసనసభ ఏకం పనిచేస్తుందుందని ఆయన అన్నారు. ఇచ్చిపుచ్చుకొనేధోరణితో, తమ ఐక్యతకు కాపాడుకొంటూ సభ్యులు పనిచేస్తుందుకు శ్రీ నంబూద్రిపాద్ హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

తరువాత కమ్యూనిస్టు శాసనసభ పక్ష నాయకులు శ్రీ ఎమ్.ఎన్ గోవిందన్ నాయర్ ప్రసంగించారు.

రాజకీయఅస్థిరత కేరళ నుంచి కేంద్రానికి మారుతున్నదని, 1957లో ఒక్క కేరళలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడగా ఈనాడు అనేక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడుతున్నవని ఆయన వివరించారు.

పిమ్మట, మార్క్సిస్టుపార్టీ పాలిట్‌బ్యూరో తరపున శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ, కేరళలోని ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని తమ పార్టీ పూర్తిగా బలపర్చగలదని ప్రకటించారు.

మార్క్సిస్టుపార్టీలో విభేదాలను గురించి కొన్ని పత్రికలు ప్రకటించిన పుకారులను ప్రజలు నమ్మవద్దని, శ్రీ నంబూద్రిపాద్ నాయకత్వాన్ని దెబ్బతీయడానికి తమ పార్టీలో ఎవరూ ప్రయత్నించడంలేదని, శ్రీ నంబూద్రిపాద్‌పట్ల, సభ్యులకు ఐక్యతపట్ల తమ పార్టీకి సంపూర్ణ విశ్వాసం కలదని శ్రీ సుందరయ్య అన్నారు.

1957 లో కేవలం కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే కేరళలో అధికారంలో వున్నదని, ఇప్పుడు కాంగ్రెస్ మినహా మిగతా ప్రతిపక్ష పక్షాలన్నీకలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నవని శ్రీ సుందరయ్య అన్నారు.

కేరళతో పాటు ఇంకా అనేక రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడనున్నాయని. కేంద్రంలో మాత్రం కాంగ్రెసు మెజారిటీదాగా పడిపోయినదని శ్రీ సుందరయ్య అన్నారు.

తరువాత శ్రీ సుందరయ్య కేరళలో ఏర్పడనున్న ఐక్య సంఘటన ప్రభుత్వం ఎదుర్కొనవలసిన గురుతర కర్తవ్యాలను గురించి వివరించారు.

కేరళలో ఏర్పడే ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వుండగలదని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. ఆర్. మహదేవ్ అన్నారు.

అనంతరం లీగు నాయకులు శ్రీ కోయా, ఆర్. యస్. పి., కే. టి. పి., కె ఎస్. పి., నాయకులు ప్రసంగించారు.

జాతికి 'పర్వదినం'

పాట్నా, ఫిబ్రవరి 27

ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం జాతికి గొప్ప పర్వదినం అని శ్రీ లోహియా నేడిక్కడ ఒక పత్రికా విలేకరుల సభలో చెప్పాడు.

రాష్ట్రపతికి గోపాలన్ తంతి

శివసేన దుర్మార్గాలను అరికట్టవలసిందిగా

తిరువనంతపురం, ఫిబ్రవరి 27

బొంబాయిలో యస్. కె పాటిల్ నిర్మించిన శివసేన కొనసాగిస్తున్న రౌడీ దర్యలను వెంటనే నివృత్తి చెస్తుంటవలసిందిగా లోక్‌సభ మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ రాష్ట్రపతికి, ప్రధానికి. మహారాష్ట్ర ముఖ్యమంత్రికి నిజ్ఞప్తిచేస్తూ తంతులు పంపారు.

బంబాయిలోని దక్షిణ భారతీయులపై శివసేన రౌడీలు దాడిచేసి, వారి ఆస్తులను, ప్రాణాలను భద్రత లేకుండా చేస్తున్నారని ఫిర్యాదుచేస్తూ మళయాళీ సంఘం గోపాలన్ వద్దకు ప్రతినిధి వర్గాన్ని పంపింది.

బీహారు నుంచి లోక్‌సభకు కమ్యూనిస్టు ఎన్నిక

జెహనాబాద్, ఫిబ్రవరి 28

బీహారులోని జెహనాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చంద్రశేఖరసింగ్ కాంగ్రెసు అభ్యర్థిపై 52 వేల మెజారిటీతో లోక్‌సభకు ఎన్నిక అయ్యారు.

ఓట్ల వివరాలు:

కమ్యూనిస్టు	1,12,287
కాంగ్రెసు	60,875
ఇండిపెండెంట్	59,784
ఎ. యస్. పి.	24,053
జనసంఘ్	18,181

విద్యుత్ కార్మికుల కోర్కెలకు బోర్డు ఛైర్మన్ సమ్మతి

సమ్మెను విరమిస్తున్నట్లు కార్యాచరణసమితి అధ్యక్షుని ప్రకటన; అరెస్టయినవారిని విడుదల చేయమని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 27

గత నెలరోజులుగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కార్మికుల సమ్మెను నేడు విరమించినట్లు విద్యుచ్ఛక్తి కార్మికుల యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ టి వి. యస్, చలపతిరావు నేడిక్కడ ప్రకటించారు.

గత మాసం రోజుల సమ్మెలో 15 వేల మంది కార్మికులు పాల్గొన్నారు. విద్యుత్ బోర్డు కార్మికులకు, యస్.ఇ.ఓ.లకు మధ్య డి. ఎ. రేట్లలో వున్న తేడాను తొలగించేందుకు, ఒక నెల జీతం అడ్వాన్సుగా ఇచ్చేందుకూ రాష్ట్ర విద్యుత్ బోర్డు ఛైర్మన్ అంగీకరించారని ఆయన చెప్పారు. గత కొలదిరోజులుగా విద్యుత్‌బోర్డు ఛైర్మన్‌కు విద్యుత్ కార్మికుల కార్యాచరణ కమిటీకి మధ్య జరిగిన సంప్రదింపుల పర్యవసానమే ఇదని అన్నారు.

1967 ఏప్రిల్‌నుండి డి. ఏ. లో వున్న తేడాను తొలగించే విషయాన్ని సాధ్యమైనంతవరకు పరిశీలించవలసిందిగా విద్యుత్‌బోర్డుకు, ప్రభుత్వానికి సిఫార్సు చేయబడుతుందని విద్యుత్ బోర్డు ఛైర్మన్ అంగీకరించారని, శ్రీ చలపతిరావు చెప్పారు.

ఈ పరిణామాల దృష్ట్యా సమ్మెను విరమించాలనీ, కార్మికులు తిరిగి పనులకు హాజరుకావాలని కోరుతూ కార్యాచరణ కమిటీ తీర్మానించింది. సమ్మెకాలంలో అరెస్టుచేసిన 2 వేల కార్మికుల్ని విడుదల చేయాలని ఈ కమిటీ ముఖ్యమంత్రిని కోరింది.

విద్యుత్ కార్మికుల సమ్మె తిరిగిప్రారంభం

విజయవాడలో

('విశాలాంధ్ర' విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 28

సమ్మె కాలంలో అరెస్టయిన కార్మికులను సన్నెందు చేస్తున్నామని స్థానిక అధికారులు చెప్పినందున విజయవాడలో తిరిగి విద్యుత్తు కార్మికులు సమ్మెకు పూనుకొనవలసి వచ్చిందని నేడిక్కడ స్థానిక కార్మికనాయకులు తెలిపారు.

గత నెల రోజులుగా సాగిన విద్యుత్ కార్మిక సమ్మెను విరమించినట్లు యూనియన్ అధ్యక్షులు డాక్టరు టి. వి. యస్, చలపతిరావు నిన్న హైదరాబాదులో ప్రకటించారు.

అరెస్టయినవారి విడుదలను రక్షణమే ఉత్తమ్యలిస్తామని, అరెస్టయిన కార్యకులను సన్నెందు చేయబోమని అధికారులు యూనియన్ సంప్రదింపులను తెలిపినట్లు స్థానిక కార్మిక నాయకులు తెలిపారు.

"కాని నేడు పనిలో ప్రవేశించడానికి కార్మికులు ఆఫీసులకు వెళ్ళగానే, అరెస్టయి బెయిలుపై విడుదలైనవారిని పనిలో పెట్టుకొనడంలేదని స్థానిక అధికారులు చెప్పినందువలన, విజయవాడలోని కార్మికులంతా సమూహేశపై తిరిగి సమ్మెను సాగించడానికి పూనుకున్నారు.

నేటి ఉదయం పనిలో ప్రవేశించిన కార్మికులు తిరిగి సమ్మె చేశారు.

తిరిగి సమ్మె జరప వలసిందిగా రాష్ట్ర సంఘం ఆదేశాలిచ్చినదని కృష్ణాజిల్లా విద్యుచ్ఛక్తి పనివారల సంఘాధ్యక్షులు శ్రీ పి. వెంకటసుబ్బయ్య తెలిపారు.

రాజస్థాన్ శాసనసభలో తనకు 93 స్థానాల సమ్మతి లభించినట్లు పుందని ముఖ్యమంత్రి లక్ష్మణ్‌సింగ్ గవర్నర్‌కు లేఖ వ్రాశారు.

కార్యదర్శివర్గ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

దాడిచేయక విధిలేని స్థితి మా పార్టీకి ఏర్పడింది.

లాభ పడింది ఇతరులు

కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల సంపర్కణ కాంగ్రెసుకు, స్వతంత్ర పార్టీకి లాభించినదని ఎన్నికల ఫలితాలు తెలియజేశాయి. మా పార్టీని నాశనం చేయాలనుకున్న మార్క్సిస్టు పార్టీ నాయకుల ఎత్తుగడలు ఘోరంగా విఫలమైనాయి. మా పార్టీకి 10,50,545, మార్క్సిస్టు పార్టీ వారికి 10,75,435 శాసనసభ ఓట్లు వచ్చాయి. కాగా కమ్యూనిస్టు పార్టీకి వారికంటే ఒక శాసనసభా స్థానం అధనంగా వచ్చింది. లోక్‌సభకు మా పార్టీకి 15,59,223. వారికి 10,03 495 ఓట్లు వచ్చాయి. మా పార్టీకి లోక్‌సభలో ఒక స్థానం వచ్చింది. వారికి ఒకటీ రాలేదు.

సావధానంగా యోచించండి

వారిని ఎగతాళి చేయాలనిగానీ, ఎత్తి పొడవాలనిగాని మావుద్దేశంకాదు. మార్క్సిస్టు పార్టీ నాయకులూ, వారిపార్టీ అనుచరులూ, యీ ఫలితాలపై లోతుగా యోచన చేయాలని మాత్రమే మేముకోరుకున్నాం. వారు ఉచితమైన సూచనాలు స్వీకరించాలని విజ్ఞప్తిచేస్తున్నాం. కమ్యూనిస్టు పార్టీని నాశనం చేయాలని వారు తలపెట్టిన కార్యం నీతి బాహ్యమే గాక, అనుభవం కూడానని యీ ఫలితాలు చూపెట్టాయి. అంతేగాక కాంగ్రెసుకు అధికారంనుండి తొలగించేందుకు, కమ్యూనిస్టు, మార్క్సిస్టు కమ్యూనిస్టు ఉభయ పార్టీల బలాన్ని పెంపొందించుకొనేందుకు లభించిన చరిత్రాత్మకమైన ఒక సువర్ణావకాశం జారి చేయబడిందని కూడా యీ ఫలితాలు తెలియజేశాయి.

గుణపాఠం

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సహకీలనం చేయక, పరస్పరం సహకరించుకోక తప్పదు అనేది యీ ఎన్నికల ఫలితాలు చెబుతున్న గుణపాఠం! పరస్పరం తోడ్పాటు లేనిదే ఉభయపార్టీలూ యే ఒక్కటీ నెగ్గలేదు. కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీలు కలిసి పనిచేయనిదే ప్రజాస్వామిక ఉద్యమం ముందుకు పోలేదు.

ఈ రెండు పార్టీలు కలిసి పనిచేయనిదే కాంగ్రెస్ పాలనను తొలగించడం సాధ్యం కాదు. సిద్ధాంత విశేషాల గురించిన చర్చలు సిద్ధాంత స్థాయిలోనే జరగాలి. సిద్ధాంత వివాదం ఎన్నికల్లో పరస్పరం ఒంటెరులను నాశనం చేసుకొనే పోరాటంగా గానీ, ప్రజాపక్షమాలను విచ్ఛిన్నంచేసేదిగా గాని పరిణమించరాదు.

"కాంగ్రెస్ మెజారిటీ"

రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు మెజారిటీ, దాని విధానాలపట్ల ప్రజలవిశ్వాసాన్నిగాని, దాని రాజకీయ బలిష్ఠతనుగాని సూచించనిదిచెప్పడానికి సంశయించవలసిన పనిలేదు. కమ్యూనిస్టు ఉమ్మడి అనైక్యత ఫలితంగానే కాంగ్రెసుకు విజయాలు లభించాయి. అని ప్రాథమికంగా గుణాత్మకమైనవికావు. ధనబలంతోనూ, అధికార యంత్రాంగం ద్వారానూ కాంగ్రెస్ గెలుపొందింది. తన గెలుపుకోసం కుల, మత భావాలను ప్రకోపింపజేయడంలో కాంగ్రెస్ అతి నీచస్థాయికి దిగజారింది.

నూతన రాజకీయ పోరాట దశ

మన దేశమూ, మన ప్రజలూ యీ నాడు ఒకకొత్త రాజకీయ పోరాట దశలోకి ప్రవేశిస్తున్నవి. ఆర్థిక రాజకీయ సమస్యలపై భారీ ఎత్తు ప్రజాపోరాటాలు ముందున్నవి.

అధ్యుదయకర అతివాద ప్రజాస్వామిక పార్టీలన్నింటినీ, ముఖ్యంగా మార్క్సిస్టుపార్టీ వారిని, ఉమ్మడి ప్రజాస్వామిక ఉద్యమం ముందున్నకర్తవ్యాలగురించిగాఢంగాయోచన చేయవలసిందిగా మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలపట్ల మన ఉభయ పార్టీలకు బాధ్యత వుంటుంది. ఐక్యకార్యాచరణకు ప్రత్యామ్నాయ నేదీలేదని చెబుతున్నాం.

ఉత్తర వియత్నాంపై నౌకాయుద్ధం

అమెరికా యుద్ధ విస్తరణ పథకానికి జాన్సన్ ధృవీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 27

ఉత్తర వియత్నాంపై అమెరికా "సమగ్ర యుద్ధం" తీవ్రతరం చేయబడుతుందని అమెరికా అధ్యక్షులు జాన్సన్ నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో ప్రకటించారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా కొనసాగిస్తున్న విమానదాడులకు తోడుగా నౌకాయుద్ధం, పిరంగిదాడులు ప్రారంభింపబడ్డాయని ఆయన అన్నారు.

తమ సైనిక రాజకీయ నాయకుల "హేతుబద్ధమైన నిర్ణయం" ఫలితంగా ఉత్తర వియత్నాం తీర ధరాతా మార్గాలను భారీ దాడి చేయడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాంలోకి కమ్యూనిస్టుల అక్రమ చొరబడటాన్ని, ఉత్తర వియత్నాంలో సైనిక నిర్మాణ పటిష్టతనూ వ్యతిరేకంగా ఈ దర్యలు నైతికోపదేశం జరుగుతున్నదని సమర్థించుకొన్నారు.

ఈ దర్యలను యుద్ధ విస్తరణగానో, యుద్ధాన్ని ఉధృతం చేయడంగానో చెప్పడానికి ఆయన నిరాకరించారు. అయితే యిటీవల అమెరికా ఉత్తర వియత్నాంపై తీసుకున్న దర్యల కంటే ఇవి అత్యంత తీవ్రమైన దర్యలని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాంలోని కొన్ని నగరాలలో మంచు పొరలను వేసి వాటిని రవాణాకు పనికిరాకుండా చేయగలం. వియత్నాం తీర ప్రాంత పంటపై అమెరికా యుద్ధ నౌకలు అగ్నివర్షం కురిపించి, ఉత్తర వియత్నాం రక్షణ ప్రాంతాన్నంతా అమెరికా పిరంగి దళం ధ్వంసం చేయగలం ఈ మార్గాలు పరిశీలనలో వున్నవని ఆయన అన్నారు.

ఇది యుద్ధ విస్తరణకాదని, ఈ మార్గాలు దర్యలు సైతం మొత్తం మీద గరంగా తీసుకుంటున్న దర్యలేనని ఆయన అన్నారు.

ఈ దర్యలు పరిస్థితి విషమిస్తుందకుండానికి సూచనలుగా చెప్పడాన్ని ఆయన నిరాకరించారు.

"మేము అనుసరిస్తున్న పథం శాంతి అన్వేషణే. దీని సాధనకు మేము అనుసరిస్తున్న దర్యలు ఉత్తమమైనవని నేను విశ్వసిస్తున్నాను. మా సైనికుల ప్రాణసంరక్షణకూ, యుద్ధాన్ని, దుర్మార్గులనూ అంతం చేయడానికీ ఉత్తమమైనవని భావించిన దర్యలను మా సైనిక రాజకీయ నాయకులు నిర్వర్తిస్తున్నారు.

ఈ ప్రాంతంలో దురాక్రమణనూ విద్రోహాలనూ అంతంచేసి శాంతి నెలకొల్పగల ఉత్తమ కార్యక్రమాన్ని మేము నిర్వర్తిస్తున్నామని నేను భావిస్తున్నాను" అని జాన్సన్ చెప్పుకొన్నారు.

ఉత్తర వియత్నాంనుండి దక్షిణ వియత్నాంకు సైనిక బలగాలు, సంపత్తులు రావాగ్రిధారే ఎక్కువ రవాణా అవుతున్నదని జాన్సన్ అన్నారు.

దీని మూలంగానే ఉత్తర వియత్నాంకు వ్యతిరేకంగా తాము మరిన్ని సైనిక దర్యలను చేపట్టవలసివస్తున్నదని.

ఈ నూతన దర్యలు చేపట్టక తుండేగాక రెండేళ్లనాటి ఉత్తర వియత్నాంపై తాము జరుపుతున్న బాంబుదాడులు సమర్థవంతమైనవనే అర్థం రావన్నారు.

సోవియట్ రక్షణ మంత్రి భారత్ సందర్శన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

భారతదేశంలో తొమ్మిది రోజులు పర్యటన జరపవలసిందిగా సోవియట్ యూనియన్ రక్షణశాఖ సర్వ సైన్యాధిపతి, ప్రథమ డిప్యూటీ మంత్రి మార్షల్ జఖరోవ్ రేపు ఇక్కడికి వస్తున్నారు.

డెహ్రాడూన్‌లోని సైనిక ఎకాడమీ, ఖడక్‌వాస్లాలోని జాతీయ సైనిక ఎకాడమీలతో సహా కొన్ని రక్షణ సంస్థలను ఆయన సందర్శిస్తారు.

అహమ్మద్‌నగర్, బొంబాయి, ఉదయపూర్, అగ్రాలలోకూడా ఆయన పర్యటిస్తారు.

మార్షల్ జఖరోవ్‌తో ఆయన సతీమణి, కొంతమంది సీనియర్ సోవియట్ సైనికాధికారులువస్తారు. వారిలో సైనికాధికారి డిప్యూటీ అధికారి కల్నల్ జనరల్ నికితిన్ మార్చేయీ, సైనికశాఖ ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ కాన్‌స్టాంటిన్ ఎఫిమోవిచ్ కూడా వుంటారు.

సుకర్నో పై సైనిక ట్రిబ్యునల్ ముందు ఆరోపణలు

సింగపూర్, ఫిబ్రవరి 28

1965 అక్టోబరు 1వ తేదీనఇండోనీషియా విఫల తిరుగుబాటు జరిగినసందర్భంలోతిరుగుబాటు నాయకులు ఇండోనీషియా సైనికాధికారులనుఅపగుపిని ఎత్తుకపోయినపరిణామంపై దర్యాప్తు జరపడానికిగానీ, వారిని వెతికి కనుగొనడానికిగానీ అధ్యక్షుడు సుకర్నో ఆదేశాలు ఇవ్వలేదని నేడిక్కడ సైనిక న్యాయస్థానం ఎదుట ఆరోపించబడింది.

ఈ తిరుగుబాటు నాయకులలో ఒకరుగా ఆరోపించబడుతున్న జనరల్ సుపార్జోపై ఈ సైనిక న్యాయస్థానం ఎదుట ఇండోనీషియా పోలీసు బలగాల అధిపతి సుత్రిస్నో వాంగ్మూలం ఇస్తూతై పద్ధంగాఆరోపించారు.

తిరుగుబాటు జరిగిన రోజున తాను జకార్తా సమీపంలోని హాలీం విమాన స్థావరం వద్ద వున్నాననీ, జనరల్ సుపార్జోతో సహా అనేకమంది తిరుగుబాటు నాయకులను సుకర్నో కలుసుకొని మంతనాలాడాడని సుత్రిస్నో ఆరోపించారు.

తిరుగుబాటు నాయకులలో ఒకరుగా ఆరోపించబడుతున్న జనరల్ సుపార్జోపై ఈ సైనిక న్యాయస్థానం ఎదుట ఇండోనీషియా పోలీసు బలగాల అధిపతి సుత్రిస్నో వాంగ్మూలం ఇస్తూతై పద్ధంగాఆరోపించారు.

తిరుగుబాటు జరిగిన రోజున తాను జకార్తా సమీపంలోని హాలీం విమాన స్థావరం వద్ద వున్నాననీ, జనరల్ సుపార్జోతో సహా అనేకమంది తిరుగుబాటు నాయకులను సుకర్నో కలుసుకొని మంతనాలాడాడని

నిస్టు ఉద్యమ ఆనైక్యత ఫలితంగానే కాంగ్రెసుకు విజయాలు లభించాయి. అని ప్రాథమికంగా గుణాత్మకమైనవికావు. ధనబలంతోనూ, అధికార యంత్రాంగం ద్వారానూ కాంగ్రెస్ గెలుపొందింది. తన గెలుపుకోసం కుల, మత భావాలను ప్రకోపింపజేయడంలో కాంగ్రెస్ అతి నీచస్థాయికి దిగజారింది.

నూతన రాజకీయ పోరాట దశ

మన దేశమూ, మన ప్రజలూ యీ నాడు ఒకకొత్త రాజకీయ పోరాట దశలోకి ప్రవేశిస్తున్నవి. ఆర్థిక రాజకీయ సమస్యలపై భారీ ఎత్తు ప్రజాపోరాటాలు ముందున్నవి.

అధ్యుదయకర అతివాద ప్రజాస్వామిక పార్టీలన్నింటినీ, ముఖ్యంగా మార్క్సిస్టుపార్టీ వారిని, ఉమ్మడి ప్రజాస్వామిక ఉద్యమం ముందున్నకర్తవ్యాలగురించిగాఢంగాయోచన చేయవలసిందిగా మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలపట్ల మన ఉభయ పార్టీలకు బాధ్యత వుంటుంది. ఐక్యకార్యాచరణకు ప్రత్యామ్నాయ నేదీలేదని చెబుతున్నాం.

పార్లమెంటుకు బక్షీ ఎన్నిక

జమ్మూ, ఫిబ్రవరి 28

కాశ్మీర్ మాజీ ప్రధాన బక్షీ గులాం మహమ్మద్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎ. ఎం. తరీఫ్‌ను ఓడించి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నేషనల్ కాన్ఫరెన్సు టికెట్‌పై పోటీ చేశారు. బక్షీ శాసన సభకుకూడా ఎన్నికయ్యారు.

అభివృద్ధినిరోధక శక్తుల ప్రాబల్యం

శ్రీ కె. డి. మాళవీయ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

గ్రామీణ ప్రాంతాలలో పెచ్చు పెరుగుతున్న అభివృద్ధి నిరోధక శక్తుల ప్రాబల్యాన్ని వామపక్షాలు, కాంగ్రెసు కలిసి ఎదుర్కొనాలని కేంద్ర మాజీమంత్రి శ్రీ కె. డి. మాళవ్యా నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సూచించారు.

ఆయన ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు అభ్యర్థిగా లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయిన సంగతి విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఇప్పుడు అనేక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడుతున్న దృష్ట్యా, కేంద్

"ప్రాథమిక హక్కుల్ని వారించే హక్కు పార్లమెంటుకు లేదు" : సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

రాజ్యాంగం గ్యారంటీ చేసిన ప్రాథమిక హక్కులకు భంగం కల్గించడానికి, లేక హరించడానికి పార్లమెంటుకు అధికారం లేదని, సుప్రీంకోర్టు (6-5) రూలింగ్ యివ్వడంద్వారా, తన పాత నిర్ణయాన్ని ఈరోజు తిరగ తోడింది

న్యాయమూర్తుల్లో మెజారిటీ అభిప్రాయాన్ని రెండు ప్రత్యేక తీర్పుల ద్వారా వ్యక్తీకరించడం జరిగింది. ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె.సుబ్బారావు తన అభిప్రాయాన్ని ప్రత్యేకంగా వివరించగా, శ్రీయుతులు జె. సి. షా, యస్. ఎమ్. సిక్రి, జె. ఎమ్. షలాట్, సి. ఎ. నైథియరింగమ్ తమ అభిప్రాయాలను సమిష్టిగా వ్యక్తీకరించారు.

మైనారిటీ అభిప్రాయాన్ని శ్రీ యమ్. హిదాయతుల్లా వ్యక్తీకరించారు.

భారత దేశంలో రాజ్యాంగం ఒక్కటే అత్యున్నత మైనదని ప్రధాన న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

రాజ్యాంగం సృష్టించిన మిగతా సంస్థలన్నీ రాజ్యాంగం పట్టం నిర్దేశించిన పరిమితులకు లోబడి పనిచేయాలని అన్నారు.

రాజ్యాంగం గ్యారంటీ చేసిన ప్రాథమిక హక్కులను పార్లమెంటు అధికారానికి అతీతమైనవని మెజారిటీ న్యాయమూర్తులు(ఆరుగురు) తమ తీర్పులో పేర్కొన్నారు.

"పార్లమెంటు ఉభయసభలూ ఏకగ్రీవంగా తీర్మానించినా రాజ్యాంగం గ్యారంటీ చేసిన హక్కులను భంగంగలగరాదు." అని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

(1950 తర్వాత చేసిన 20 రాజ్యాంగ సవరణలు, పార్లమెంటులో మూడింట రెండువంతుల మెజారిటీతో చేసినవే మెజారిటీ శాసనసభలు ఆమోదించిన తర్వాత కొన్ని సవరణలు అమలులోకి వచ్చాయి.)

పంజాబ్ ఘటనంస్కరణల చట్టాన్ని సమర్థిస్తూ ఒక కుటుంబం తెచ్చిన రిట్ పిటీషన్‌పై సుప్రీంకోర్టు ఈ తీర్పు చెప్పింది.

రాజ్యాంగం గ్యారంటీ చేసిన ప్రాథమిక హక్కులపై పరిమితి పెట్టడానికిగాని, కుదించడానికిగాని పీఠంగా ప్రభుత్వానికి చట్టం చేసే అధికారం గలదా? లేదా? అన్న అంశాన్ని ప్రస్తావించి సుప్రీం కోర్టు ఈ తీర్పు చెప్పింది.

ఇదివరకు రెండుదఫాలు ఈ అంశం సుప్రీంకోర్టు ముందుకు వచ్చింది. రాజ్యాంగ సవరణ బిల్లులకు, మిగతా బిల్లులకు తేడా వున్నదా? లేదా? అనేఅంశం తిరిగియిప్పుడు సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది.

1951 లో మొట్టమొదటి రాజ్యాంగ సవరణచట్టం చెల్లనేరదని బీహార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీ ప్రసాద్ అనే అయన వేసిన రిట్‌పై అనాడు సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ రాజ్యాంగాన్ని సవరించడం కూడా ప్రభుత్వానికున్న శాసనాధికారాలలో ఒకటని పేర్కొన్నది.

రాజ్యాంగంలో పేర్కొన్న షరతుల కనుగుణంగా రాజ్యాంగ చట్టాన్ని సవరించితే అభ్యంతరం వుండనక్కర లేదని తెలిపింది.

పెండ్లికానుక

విజయవాడ, ఫిబ్రవరి 27

విజయవాడ భాస్కరరావు పేట వాస్తవ్యులు శ్రీ కోగంటి రామయ్యగారి కుమార్తె ధనలక్ష్మిని తెనాలి తాలూకా మాల్పూరు వాస్తవ్యులు శ్రీ మొవ్వా భూషయ్యగారి కుమారుడు సత్యనారాయణకు నిన్న ఉదయం యిక్కడ వివాహం జరిగింది. ఆ సంధర్భంలో వధూవరులు విశాలాంధ్రదినపత్రికకు రు.5లు కానుకగా యిచ్చారు.

ఉత్తర ప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల సమీక్ష

లక్నో, ఫిబ్రవరి 27

ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షాలు ఎక్కువసీట్లు సంపాదించుకున్నాయి. అందుకు కారణం ప్రజలలో పేర్కొన్న కాంగ్రెసు వ్యతిరేకతే.

లోక్‌సభలో 85 సీట్లకు కాంగ్రెసు 47 సీట్లు గెలుచుకోగా, మిగిలిన 33 సీటు ప్రతిపక్షాలు గెలుచుకున్నాయి.

మూడవ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెసుకు 66 సీట్లు జనసంఘానికి 7 సీటు, యస్. యస్. పి., కమ్యూనిస్టుపార్టీలకు ఒక్కొక్క సీటు వచ్చాయి. కాని యీసారి జనసంఘానికి 12 సీటు, యస్. యస్. పి కి 6 సీట్లు, కమ్యూనిస్టుపార్టికి 5 సీటు, హార్డ్‌కోర్టుపార్టీకి 1 సీటు వచ్చాయి.

మంత్రులలోనుకూడా చాలామంది కాంగ్రెసు అగ్రనాయకులుయీ ఎన్నికల్లో ఓడిపోయారు.

ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ, ఆరోగ్య మంత్రి సుశీలానయ్యార్, దినేష్‌సింగ్, శక్తి దర్శన్ ఎన్నికయ్యారు.

ఓడిపోయినవారిలో కేశవదేవ్ మాలవ్యా, సుభద్రా జోషీ, అజిత్ ప్రసాద్ జైన్‌లు ముఖ్యులు.

కేంద్రమంత్రి మహావీర్ త్యాగి, యశ్‌పాల్ సింగ్ చేతిలో ఓడిపోయారు.

ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో మజిలిసే ముషావరాత్ పలుకుబడి ప్రదర్శితం కావడం కొత్త అంశం. వారు 35 నియోజకవర్గాల్లో వివిధ పార్టీల అభ్యర్థులను బలపరచారు.

వారిలో ముగ్గురు ఇండిపెండెంట్లతో సహా కమ్యూనిస్టు, హార్డ్‌కోర్టు స్వతంత్ర, యస్. యస్. పి. లకు చెంది నలుగురుముంది అభ్యర్థులు గెలుపొందారు.

హర్‌పాయ్‌కి వ్యతిరేకంగా కాంగ్రెసు అభ్యర్థి సుభద్రా జోషీని కూడా వారు బలపరచారు.

కొంతమంది తిరుగుబాటు కాంగ్రెసు వాదులు ఇండిపెండెంట్లుగాను, పార్టి టికెట్టుపైన పోటీ చెయ్యడం కూడా ముఖ్యాంశం. జనసంఘ్ టికెట్టుపై పోటీ చేసిన ముగ్గురు తిరుగుబాటు కాంగ్రెసు వాదులు గెలిచారు.

స్వతంత్రపార్టీకి 1962 లో 3 సీట్లురాగా, యిప్పుడు ఒకేసీటు లభించింది.

ఒరిస్సా విద్యుత్ శాఖ డిప్యూటీ మంత్రి ఓటమి

భువనేశ్వర్, ఫిబ్రవరి 27

ఒరిస్సా నీటిపారుదల, విద్యుత్ శాఖ డిప్యూటీమంత్రి శ్రీ ప్రహ్లాదమలిక్, కటక్ జిల్లాలోని పట్టెముండై నియోజకవర్గంలో పి. యస్. పి. అభ్యర్థి శ్రీ విశ్వనాథ్ మల్లిక్ చేతిలో ఓడిపోయారు.